
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఫిబ్రవరి 27 2026



suryachitramagazine@gmail.com













# తెలుగు సినిమాల్లో హోలీ...కేళీ

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026 

# తెలుగు సినిమాల్లో హోలీ...కేళీ

**కులమతబేధాలు లేకుండా అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే పండుగ హోలీ. ఈ పండుగనాడు చిన్నా పెద్దా తేడా లేకుండా కేరింతలు అంబరాన్ని తాకుతాయి. ఏడు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని తడిసి ముద్దయి పుడమితల్లి రంగుల గంగతో పులకించిపోతుంది. చలికాలం పోయి వచ్చే వేసవి వేళలో వసంత ఋతువుకి ఆహ్వానం పలికే వేడుకే హోళి. వసంతుని రాకతో పులకరించిన ప్రకృతిని చూసిన మనుషుల్లో అనేక వికారాలు ఉద్భవిస్తాయి. భౌతికమైన కామ, క్రోధ, మద, మాత్సర్యాలను విజ్ఞానమనే మంటల్లో తగలబెట్టి మంచి జీవితం గడపటమే ఈ పండగ ముఖ్య ఉద్దేశ్యం. హోలీ పండుగ సందర్భంగా సూర్య స్పెషల్ స్టోరీ..అలా తెలుగు చిత్ర సీమలో ఫేమసై హోలీ పాటలేంటో ఓ సారి చూద్దాం...**



హీరోలు రంగులు పూసుకున్నారు.ఇది ప్రకృతి పండగ. ప్రకృతిలో దొరికే సహజసిద్ధమైన పూలతో తయారు చేసిన రంగులు పూసుకోవడం ఈ పండగ ప్రత్యేకత. ముఖ్యంగా మోదుగుపూలతో రంగును తయారు చేసి జల్లుకుంటారు. అది ఆరోగ్యానికి కూడా మంచి చేస్తుంది. ఎలాంటి రసాయనాలు లేకుండా వాడితే.. పొల్యూషన్ కూడా పాడవ్వకుండా ఉంటుంది. గతేడాది 'రంగ్ దే' సినిమాలో ఏకంగా రంగులపై సినిమా తెరకెక్కడం విశేషం. అందుకోసం.. ప్రతిఒక్కరూ రసాయన రంగులకు బదులుగా సంప్రదాయ రంగులను వాడి.. తమ జీవితాల్లో రంగులను నింపాలని కోరుకుందాం.

మంచి స్టెప్పులేయించే సాంగ్స్. ఎప్పటి నుంచో ఈ పండుగ కోసం ఎదురుచూసే వాళ్లు ఆ రోజు కచ్చితంగా రంగుల్లో మునిగి తేలాలని అనుకుంటుంటారు. అదే రంగులతో సంబరాలు చేసుకోవాలనుకుంటుంటారు. రంగులు చల్లుకోవడంలో ఉండే సంతోషం రెట్టింపు అవ్వాలంటే పాటలు తప్పకుండా కావాల్సిందే కదా. మన ప్రియమైన వారిని అదే రంగుల్లో నింపడం లాంటివి చెస్తూ ఎంతో ఆనందంగా గడుపుతుంటాం. జీవితం రంగులమయం కావాలని కాంక్షిస్తూ ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకోవడంలో ఉండే సంతోషం రెట్టింపు అవ్వాలంటే పాటలు తప్పకుండా కావాల్సిందే కదా. అయితే సినిమాల్లోనూ ఈ హోలీ కోసం ఎన్నో పాటలు వచ్చాయి. అభిమానుల చేత స్టెప్పులు వేయించాయి.

సిల్‌సిలా : బాలీవుడ్ స్టార్ హీరో, బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ లీడ్ రోల్‌లో వచ్చిన సిల్‌సిలా సినిమాలో రంగ్ బర్‌సే బీగీ చునర్‌వాలీ అనే సాంగ్ అటు నార్త్‌లోనే కాకుండా ఇటు సౌత్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సాంగ్‌కు అప్పటి జనరేషన్ నుంచి ఇప్పటి యూత్ వరకు అందరూ స్టెప్పులేసినవారే.

యే జవానీ హై దీవానీ : ఈ సినిమాలో వచ్చే బలమ్ పిచ్‌కారీ సాంగ్‌లో హోలీ థీమ్‌ను ఎంతో చక్కగా చూపించారు. ఇందులో హీరో రణ్‌బీర్ కపూర్, హీరోయిన్

ఏడాదిలో ఒక్కసారి వచ్చే ఈ పండుగ నిజ జీవితంలో ఎంత కలర్‌ఫుల్ గా ఉంటుందో.. అదే సీన్ తెరపై కనిపిస్తే.. ఆ సీన్ కు మంచి మ్యూజిక్ తోడైతే.. చక్రం సినిమాలో సిరివెన్నెల రాసిన రంగేలీ హోలీ పాట సూపర్ హిట్ ఉంటుంది. ప్రభాస్, చార్మీలు రంగుల వర్షంలో తడిసారు. కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రాఖీ సినిమాలో కూడా రంగు రబ్బా రబ్బా అంటుంది రంగు అంటూ రంగులు పూసుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్.



ఇక రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన మాస్ సినిమాలోనూ నాగార్జున రంగుల్లో మునిగి తేలాడు. సాహితి రాసిన కొట్టు కొట్టు కొట్టు రంగు తీసి కొట్టు అంటూ నాగ్ హోలీ సెలబ్రేట్ చేశాడు. మాస్ కంటే ముందు నాగ్.. సీతారామ రాజు సినిమాలో రంగులు పూసుకున్నాడు. నందమూరి హరికృష్ణతో కలిసి ఈ సినిమాలో కూడా హోలీ సంబరాలు చేసుకున్నారు. మంచు మనోజ్ హీరోగా వచ్చిన శ్రీ సినిమాలోనూ హోలీహోలీ పండగల్లే ఉల్లాసమేదో ఉప్పొంగుతుంది నాలో అని చల్లుకున్నాడు. దశరథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో తమన్నాతో కలిసి రంగులు చల్లుకున్నాడు.

ఇప్పటి హీరోలు మాత్రమే కాదు.. అప్పటి హీరోలు కూడా హోలీ రంగుల్లో మునిగితేలారు. 1987లో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకుడు సినిమాలో కమల్ హాసన్ రంగులు జల్లుకున్నారు.కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన పదరేళ్ల వయసు సినిమాలో వయస్సంత ముదుపుకట్టి.. వసంతాలే ఆడుకుందాం.. లాంటి పాటలు బావ మరదలు మధ్య ఉండే హోలీ సరదాలను చూపించింది.
వెంకటేష్ హీరోగా నటించిన 'జెమిని' సినిమాలోని దిల్ దీవానా' కూడా హోలీ నేపథ్యంలో తెరకెక్కింది. అటు పలువురు హీరోలు వెండితెరపై రంగులు జల్లు కున్నారు.

అనేక సినిమాల్లో హోలీ సన్నివేశాలు తెలుగు తెర మీద రంగులను పులిమాయి. నీస్నేహం, ఇంద్ర, ఓయ్, హోలీ లాంటి సినిమాల్లో హోలీ సీన్స్ తో

దీపికా పదుకుణె వేసే స్టెప్స్ సాంగ్ కు

మూడవ పేజీలో



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఫిబ్రవరి 27 2026 

2వపేజీ తరువాయి...

హైలైట్‌గా నిలిచింది. వీటితో పాటు పలు ఎనర్జిటిక్ సాంగ్స్ను పలు ఈవెంట్స్లో ప్లే చేసిన సందర్భాలు ఉన్నాయి. అందులో బద్రికీ దుల్హనియా టైటిల్ సాంగ్, మేరీ బ్రదర్ కీ దుల్హనియాలోని మధుబాల సాంగ్ ఇలా చాలా ఫేమస్ అయ్యాయి.

**'నాయకుడు'-సందె పొద్దు మేఘం**

తెలుగు సినిమాల్లో 80వ దశకం నుంచే రంగుల హోలీ పాటలు, సన్నివేశాలతో వెండితెరపై మరిన్ని రంగులను తీసుకొచ్చింది ఈ హోలీ. అప్పటినుంచి పలు తెలుగు సినిమాల్లో ఈ హోలీపై ఏదొక పాటో లేదో సన్నివేశంలో కనిపిస్తూ ఉంటాయి. అంతేకాదు ఈ పాటలు ఆ సినిమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా తర్వాత ఫేవరేట్ సాంగ్ లుగా నిలుస్తుంటాయి. అలాంటి సినిమాల్లో మొదట చెప్పుకోవాల్సిన సినిమా కమల్ హాసన్ నటించిన 'నాయకుడు'. ఈ సినిమాలో హోలీ పండుగపై వచ్చే 'సందె పొద్దు మేఘం' పాట ప్రేక్షకాదరణ పొందింది. హోలీ పండుగ వస్తే గుర్తొచ్చే పాటల్లో ఇది కూడా ఒకటి. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతంలో వెన్నెలకంటి సాహిత్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఈ పాటను ఆలపించారు.



మంచి స్టెప్పులేయించే సాంగ్స్. ఎప్పటి నుంచో ఈ పండుగ కోసం ఎదురుచూసే వాళ్లు ఆ రోజు కచ్చితంగా రంగుల్లో మునిగి తేలాలని అనుకుంటుంటారు. అదే రంగులతో సంబరాలు చేసుకోవాలనుకుంటుంటారు. రంగులు చల్లుకోవడంలో ఉండే సంతోషం రెట్టింపు అవ్వాలంటే పాటలు తప్పకుండా కావాల్సిందే కదా. మన ప్రియమైన వారిని అదే రంగుల్లో నింపడం లాంటివి చెస్తూ ఎంతో ఆనందంగా గడుపుతుంటాం. జీవితం రంగులమయం కావాలని కాంక్షిస్తూ ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.




**'చక్రం'- రంగోలీ హోలీ**

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'చక్రం' మూవీలో 'రంగోలీ హోలీ' పాట అత్యంత ఆదరణ పొందిన హోలీ పాటల్లో ఒకటి. ఈ సినిమాకు దివంగత సంగీత దర్శకుడు చక్రి సంగీతం అందించారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి ఈ హోలీ పాటకు అర్థవంతమైన సాహిత్యాన్ని అందించగా శంకర్ మహదేవన్ ఈ పాటను ఎనర్జటిక్ గా ఆలపించారు. ఆ పాట ఆద్యంతం హోలీ పండుగను గుర్తుచేసే విధంగా ఉంటుంది. ఈ పాట కూడా టాలీవుడ్ హోలీ సాంగ్స్ లలో చెప్పుకోదగినది.

**'రాఖీ'- రంగు రబ్బా రబ్బా:**

యంగర్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'రాఖీ' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా అంతే హిట్ ను అందుకున్నాయి. సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకు మ్యూజిక్ అందించారు. అందులో ముఖ్యంగా హోలీ పండుగ మీద వచ్చే 'రంగు రబ్బా రబ్బా' పాట ఎంతో ఉత్సాహభరితంగా ఉంటుంది. సుద్దాల అశోక్ తేజ సాహిత్యంలో డీఎస్పీ సంగీతంలో ప్రియా హిమేష్






తో కలిసి అమల్‌రాజ్ పాడిన 'రంగు రబ్బా రబ్బా' సాంగ్ హోలీ పండుగలో పత్యేక ఆకర్షణగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

**'జెమిని'- దిల్ దీవానా:**

విక్టరీ వెంకటేష్ నటించిన 'జెమిని' సినిమాలోని 'దిల్ దీవానా' పాట కూడా హోలీ పండుగ నేపథ్యంలో సాగే పాటే. వేటూరి సుందరరామమూర్తి రాసిన సాహిత్యంలో ఉష పాడిన దిల్ దీవానా పాట మార్వాడీ ఫ్యామిలీలో జరిగే హోలీ పండగను తలపించేలా ఉంటుందీ. ఈ పాటలో నమిత డాన్స్ ఆకట్టుకుంటుంది. ఈ సాంగ్ కూడా హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోదగినది.









ఐశ్వర్యా మీనన్ ప్రధానంగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆమె 1989 మే 8న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించింది, ఈ అమ్మడు పెరిగిందంతా చెన్నైలో.. ఆమె చెన్నైలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ నుంచి జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసింది. ఐశ్వర్యా తన నటనా జీవితాన్ని 2012లో కన్నడ చిత్రం దాసవాళాతో మొదలుపెట్టింది. ఐశ్వర్యా తన నటనా జీవితాన్ని 2012లో కన్నడ చిత్రం దాసవాళాతో మొదలుపెట్టింది. అయితే, ఆమెకు గుర్తింపు తెచ్చిన చిత్రం 2013లో విడుదలైన తమిళ చిత్రం తమిళ్‌పడం 2.0. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నా రాఖీ కథ అనే సినిమాతో కెరీర్ మొదలుపెట్టింది. ఈ ముద్దుగుమ్మ నటనతో విభిన్న పాత్రల్లో నటించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తమిళ్‌పడం 2.0లో ఆమె నటన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిన్నదానికి క్రేజీ సినిమా ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. 2023లో ఐశ్వర్యా మీనన్ నటించిన తెలుగు చిత్రం స్పై ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన పొందింది. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రాల్లో కొన్ని కొత్త ప్రాజెక్టులపై పనిచేస్తుంది. ఈ చిన్నదాని అందానికి కుర్రకారు ఫిదా అవుతున్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



# 8 వారాల తర్వాతే.. ఓటీటీ లకు ఫిలింఛాంబర్ ఝలక్

ఓటీటీల కారణంగా థియేట్రికల్ బిజినెస్ సర్వనాశనమైందని ఆవేదన వ్యక్తమవుతోంది. సినీపరిశ్రమ దిగ్గజాలు భవిష్యత్ పై మరింత ఆందోళనతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటీటీలపై ఉత్తరాదిన తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అక్కడ 8 వారాల తర్వాతే ఓటీటీలో సినిమాని స్ట్రీమింగ్ చేయాలనే నియమం ఉంది. అయితే ఈరోజు (25 ఫిబ్రవరి 2026) హైదరాబాద్‌లో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో థియేటర్ల మనుగడను కాపాడేందుకు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే... థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గుతున్న నేపథ్యంలో సినిమాల ఓటీటీ విడుదలకు సంబంధించి కఠినమైన నిబంధనలు అమలు చేయాలని ఫిలిం ఛాంబర్ ప్రతిపాదించింది. ఏ సినిమా అయినా థియేటర్లలో విడుదలైన 8 వారాల (56 రోజులు) తర్వాతే ఓటీటీలో స్ట్రీమింగ్ కావాలి. సినిమాలు విడుదలైన 3 లేదా 4 వారాలకే ఓటీటీలోకి వచ్చేస్తుండటంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదని, దీనివల్ల ఎగ్జిబిటర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఛాంబర్ అభిప్రాయపడింది. ఈ సమావేశానికి సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, ఠాగూర్ మధు వంటి ప్రముఖ నిర్మాతలు, సుమారు 40 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. ఈ ప్రతిపాదనను ఫైనలైజ్ చేసే ముందు తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ సభ్యులతో చర్చలు జరపాలని నిర్ణయించారు. దీనికోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. కట్-ఆఫ్ డేట్ రూల్ ఎప్పటి నుండి అమలులోకి వస్తుందనే దానిపై ఒక ప్రకటన చేస్తారు. ఆ తేదీ కంటే ముందు ఓటీటీ ఒప్పందాలు చేసుకున్న సినిమాలకు.. 60 శాతం పైగా షూటింగ్ పూర్తయిన సినిమాలకు కొంత మినహాయింపు ఉండవచ్చు. ఎందుకు ఈ నిర్ణయం? ఉత్తరాదిలో (నార్త్ ఇండియా) ఇప్పటికే పీవీఆర్ -ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ చైన్స్ 8 వారాల నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నాయి. ఆ నిబంధన పాటించని సినిమాలను వారు ప్రదర్శించడం లేదు. ఇప్పుడు అదే పద్ధతిని టాలీవుడ్‌లో కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎగ్జిబిటర్లు పట్టుబడుతున్నారు. ఈ నిర్ణయం వల్ల చిన్న సినిమాలకు ఇబ్బంది కలగకుండా.. బడ్జెట్ ఆధారంగా ఏవైనా మార్పులు చేస్తారా? అనేది ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ చర్చల తర్వాతే తెలుస్తుంది. 8 వారాల గ్యాప్ నియమం అమలైతే థియేటర్లకు మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని ఆశిద్దాం.




## ఐదు ఓటీటీ యాప్‌లపై ప్రభుత్వ నిషేధం.. డొమైన్ పేరు మారితే కనిపెట్టలేరా?

సమాచార ప్రసారాల శాఖ ఇటీవల బూతు లేదా నీలి చిత్రాల యాప్ లను భీకరంగా స్క్రుటినీ చేస్తోంది.. చెత్త, బూతు, నీలి చిత్రాలు లేదా వీడియోలను అందించే ఓటీటీలను పూర్తిగా నిషేధిస్తోంది. గతంలో కూడా ప్రభుత్వం పలు ఓటీటీలను నిషేధించగా ఇప్పుడు మరో ఐదు ఓటీటీలను నిషేధించడం సంచలనంగా మారింది. ఇవి పిల్లలు, యువతరాన్ని సర్వనాశనం చేస్తున్నాయి. పెద్దల్ని కూడా తప్పు దారి పట్టిస్తున్నాయి. గంటల తరబడి విలువైన సమయాన్ని కిల్ చేస్తున్నాయి. మెదడులో డోపమైన్ విడుదల కాకుండా చేస్తున్నాయి...డిజిటల్ కంటెంట్ రూల్స్‌ని ఉల్లంఘిస్తున్న దుష్ట ఓటీటీలు రూపం మార్చుకుని కూడా ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అందుకే చివరికి అలా భారతప్రభుత్వం చెక్ పెట్టింది. తాజా పరిణామంతో డిజిటల్ ప్లాట్ ఫామ్‌ల యజమానులు నియమాలను తెలుసుకోవాల్సిన సమయం వచ్చింది.. పూర్తి వివరాల్లోకి వెళితే... కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ (ఎంఐబి) అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఐదు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లపై తాజాగా నిషేధం విధించింది. 24 ఫిబ్రవరి 2026న ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. డిజిటల్ కంటెంట్ నిబంధనలు -ఐటి రూల్స్ 2021 సహా అశ్లీలతకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను ఉల్లంఘించినందుకుగాను ఈ చర్యలు తీసుకున్నారు. తాజాగా నిషేధించబడిన 5 ఓటీటీల వివరాల్లోకి వెళితే.. మూడ్ ఎక్స్ వీఐపి, కోయల్ ప్లేప్రో, డిజి మూవీప్లెక్స్, అనుభూతి, జుగ్ను అనే ఐదు ఓటీటీలకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఈ ప్లాట్ ఫామ్‌లు యథేచ్ఛగా అర్ధనగ్న, శృంగార వీడియోలను పోస్ట్ చేయడం వల్లనే నిషే ధం అమల్లోకి వచ్చింది. గతంలో కూడా ఈ తరహాలో కొన్ని ఓటీటీలను ప్రభుత్వం నిషేధించింది. గతేడాది (2025) జూలైలో కూడా ప్రభుత్వం ఒకేసారి 25 ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించింది. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటి వివరాలను పరిశీలిస్తే.. (గతంలో ఆల్ట్ బాలాజీ), ఉల్లు, దేశి ఫ్లిక్స్, బిగ్‌షాట్స్ యాప్, బూమెక్స్, నియోన్‌ఎక్స్ విఐపి, కంగన్ యాప్, హాట్‌ఎక్స్ విఐపి, సోల్ టాకీస్, అడ్డా టీవీ వంటి వాటిని భారత ప్రభుత్వం నిషేధించింది. నిషేధానికి ప్రధాన కారణాలు: ఎటువంటి కథాం శం లేకుండా కేవలం నగ్నత్వం, అసభ్యకరమైన సన్నివేశాలను చూపించడమే దీనికి కార ణం. అశ్లీ లత విషయంలో నిబంధనలను ఉల్లం ఘించారు. ఐటీ రూల్స్ 2021 కింద సెక్షన్ 69ఏ ప్రకారం.. సామాజిక నైతికతకు విఘాతం కలిగించే కం టెంట్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది. పిల్లలు, యువతను తప్పుదారి పట్టించే కంటెంట్ ని ఇవ్వడం నేరం. దీనిపై గతంలో హెచ్చ రించినా కానీ కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు తమ కంటెం ట్‌ను మార్చుకోకుండా డొమైన్ పేర్లు మార్చి మళ్లీ అదే కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు (ఐఎస్.పిలు) ఈ వెబ్‌సైట్‌లు, యాప్‌లను వెంటనే బ్లాక్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026


మెగా, అల్లు కుటుంబాల్లో ఏ చిన్న వేడుక జరిగినా అది సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో వైరల్ అవుతుంటుంది. ప్రస్తుతం అల్లు వారి ఇంట్లో పెళ్లి బాజాలు మోగుతుండటంతో అటు ఫ్యాన్స్, ఇటు సినీ సెలబ్రిటీల సందడి మామూలుగా లేదు. మార్చి 6న జరగబోయే ఈ వేడుకకు సంబంధించి ఇప్పటికే నెట్టింట రకరకాల చర్చలు నడుస్తున్నాయి. పెళ్లికి ముందు అల్లు అర్జున్ తన తమ్ముడి కోసం ఇచ్చిన గ్రాండ్ పార్టీలోని కొన్ని మూమెంట్స్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ఇలాంటి సెలబ్రిటీ పార్టీలు అంటే గ్లామర్, సందడి మాత్రమే కాకుండా కొన్ని వివాదాలు కూడా తోడవుతుంటాయి. ఈ పార్టీలో తీసుకున్న ఒక గ్రూప్ ఫోటో బయటకు వచ్చినప్పటి నుండి సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అల్లు శిరీష్ నయనిక జంటతో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, అల్లు అర్జున్ తమ భార్యలతో కలిసి ఈ ఫోటోలో కనిపించారు. అయితే ఈ ఫోటోలో ఒక సున్నితమైన అంశంపై నెటిజన్లు రకరకాలుగా స్పందించడంతో అల్లు శిరీష్ స్వయంగా స్పందించాల్సి వచ్చింది. అసలు విషయం ఏంటంటే, ఈ పార్టీకి రామ్ చరణ్ అయ్యప్ప మాలలో దర్శనమిచ్చారు. అయ్యప్ప స్వామి మాలలో ఉండి ఇలాంటి పార్టీలకు హాజరు కావడం ఏంటని, అక్కడ ఆల్కహాల్ వంటివి ఉంటే మాల నియమాలకు భంగం కలుగుతుంది కదా అని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేయడం మొదలుపెట్టారు. చరణ్ మాల దీక్షలో ఉండి ఇలాంటి వేడుకలకు వెళ్లడంపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు మొదలయ్యాయి. ఈ ట్రోల్స్‌కు అల్లు శిరీష్ తన ఇన్స్టాగ్రామ్ కామెంట్స్ ద్వారా గట్టి క్లారిటీ ఇచ్చారు. స్వామి (రామ్ చరణ్) ఎవరూ ఆల్కహాల్ ముట్టుకోకముందే మా పార్టీకి వచ్చారు. మమ్మల్ని విష్ చేసి వెంటనే అక్కడి నుండి వెళ్ళిపోయారు. లార్డ్ అయ్యప్ప పట్ల చరణ్ కు ఉన్న డెడికేషన్ నాకు చాలా ఇష్టం అంటూ శిరీష్ ఆ కామెంట్‌కు రిప్లై ఇచ్చారు. ఈ వివరణతో చరణ్ పై వస్తున్న విమర్శలకు ఒకరకంగా చెక్ పడినట్లయింది. అల్లు శిరీష్ తన లాంగ్ టైమ్ లవర్ నయనిక రెడ్డిని మార్చి 6న వివాహం చేసుకోబోతున్నారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీతో పాటు చిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజాలు రాబోతున్నారు. ఇప్పటికే శిరీష్ తన తల్లిదండ్రులతో కలిసి కుటుంబ సభ్యులను పెళ్లికి ఆహ్వానిస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. తన కజిన్ పై వస్తున్న నెగిటివిటీని శిరీష్ ఇంత త్వరగా క్లియర్ చేయడం మెగా అల్లు అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్దితో బిజీగా ఉన్నా, మాల నియమాలను పాటిస్తూనే కుటుంబ వేడుకలకు హాజరవుతున్నారు. శిరీష్ ఇచ్చిన ఈ క్లారిటీ ఇప్పుడు ఇంటర్నెట్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇక బుచ్చిబాబు దర్శకత్వంలో చేస్తున్న పెద్ది సినిమాను ఏప్రిల్ 30న విడుదల కానుంది.



సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026







# బర్త్‌డే స్పెషల్

**కమెడియన్‌గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా మెప్పిస్తున్న సునీల్ పుట్టిన రోజు ఫిబ్రవరి28. ఈ సందర్భంగా ఆయన సినీ ప్రయాణంలోని ఆసక్తికరమైన విషయాలు మీకోసం.. సునీల్.. టాలీవుడ్‌లో కమెడియన్‌గా కెరీర్ ప్రారంభించి, కొన్నేళ్ల పాటు తనదైన మార్క్ కామెడీతో ప్రేక్షకులను అలరించిన నటుడు. ఆ తర్వాత కథానాయకుడిగానూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు.డబ్బింగ్ ఆర్టిస్టుగానూ మెప్పించారు. అన్ని రోల్స్ కలిపి ఇప్పటి వరకూ దాదాపు 200కి పైగా చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీ క్యారక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా రాణిస్తున్నారు. ఈ భీమవరం బుల్లోడి సినీ ప్రయాణంలోని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం...**

సునీల్ అసలు పేరు ఇందుకూరి సునీల్ వర్మ. 1974 ఫిబ్రవరి 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమవరంలో జన్మించారు. తన బాల్యమంతా అక్కడే గడిపిన ఆయన తన ఐదవ ఏటనే తండ్రిని కోల్పోయారు. డాన్స్ మీద ఉన్న ఆసక్తి, మెగాస్టార్ చిరంజీవి అంటే ఉన్న అభిమానం ఆయన్ని సినిమా రంగం వైపు అడుగులు వేసేలా చేసాయి. బి.ఏ పూర్తయ్యాక హైదరాబాద్ కు వచ్చి డాన్సర్ గా, ఆర్ట్ డైరెక్టర్ గా, విలన్ గా అవకాశాల కోసం ప్రయత్నించారు. చివరకు తన స్నేహితుడు, రూమ్మేట్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కథ అందించిన నువ్వే కావాలి (2000) సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి కమెడియన్ గా ఎంట్రీ ఇచ్చారు. అనతి కాలంలోనే స్టార్ కమెడియన్ గా ఎదిగారు.

కమెడియన్‌గా కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు సునీల్.. 2006లో అందాల రాముడు సినిమాలో హీరో అవతారమెత్తాడు. ఫస్ట్ మూవీ హిట్టవదంతో వరుసగా లీడ్ రోల్స్ పోషించే అవకాశాలు వచ్చాయి. ఆ సమయంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో చేసిన మర్యాద రామన్న చిత్రం అతని కెరీర్ ని పూర్తిగా మార్చేసింది. అప్పటి వరకూ హీరో కమ్ కమెడియన్‌గా సినిమాలు చేస్తూ వచ్చిన సునీల్.. ఫుల్ టైం హీరోగా మారిపోయారు. ఒకప్పుడు కాస్త బొద్దుగా కనిపించే ఆయన.. ఒక్కసారిగా కండలు తిరిగిన సిక్స్ ప్యాక్ బాడీలోకి మారి అందరినీ ఆశ్చర్య పరిచారు. ఈ విధంగానే పూల రంగడు వంటి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. తడాకా లాంటి మల్టీస్టారర్ తో ఆకట్టుకున్నారు.
అయితే హీరోగా సునీల్ ప్రయాణం ఆశించిన విధంగా ముందుకు సాగలేదు. స్క్రిప్ట్ సెలక్షన్ లో చేసిన పొరపాట్ల వల్ల బాక్సాఫీస్ వద్ద బ్యాక్ టూ బ్యాక్ ఫ్లాప్స్ చవిచూశారు. కృష్ణాష్టమి, ఈడు గోల్డ్ హే, జక్కన్న, ఉంగరాల రాంబాబు, 2 కంట్రీస్, సిల్లీ ఫెలో.. ఇలా వరుస పరాజయాలు పలకరించడంతో హీరోగా కెరీర్ డౌన్ ఫాల్ అవడం స్టార్ట్ అయింది. అలాంటి టైంలో కాస్త గ్యాప్ తీసుకుని, అరవింద సమేత వీర రాఘవ మూవీతో సపోర్టింగ్ ఆర్టిస్టుగా రీఎంట్రీ ఇచ్చారు. అప్పటి నుంచి ఎప్పటికప్పుడు విభిన్నమైన పాత్రల్లో నటిస్తూ తనని తాను కొత్తగా ఆవిష్కరించుకున్నారు. అవకాశం వచ్చినప్పుడు విలన్ రోల్స్ లోనూ అలరిస్తున్నారు.

డిస్కో రాజా సినిమాతో విలన్‌గా మారిన సునీల్.. కలర్ ఫోటో చిత్రంలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో మెప్పించారు. పుష్ప: ది రైజ్ సినిమాలో చేసిన మంగళం శ్రీను క్యారక్టర్ ఆయనకు పాన్ ఇండియా వైడ్‌గా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇది ఆయన్ను తమిళ్ లోనూ బిజీ ఆర్టిస్టుగా మార్చేసింది. మార్క్ ఆంటోనీ జైలర్ మహావీరుడు లాంటి చిత్రాలు కోలీవుడ్ ఆడియన్స్ కు దగ్గర చేసాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఫిబ్రవరి 27 2026


# చిత్ర

## ఇరుగు పొరుగు

స్నేహంలోనే కాదు, పారితోషికాలు పంచుకోవడంలోను స్నేహితులు కమల్ హాసన్, రజనీకాంత్ సమానంగా ఆలోచిస్తున్నారా? అంటే అవుననే తమిళ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఈ సూపర్ సీనియర్లు నటిస్తున్న చిత్రానికి సమాన పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తోంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్ మనవడు, తమిళ హీరో ఉదయనిది స్టాలిన్ కుమారుడు అయిన ఇన్బన్ స్టాలిన్ కేవలం 21 ఏళ్ల వయసుకే సినీనిర్మాతగా మారాడు. ఇన్బన్ మరోవైపు నటుడిగాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నాడు.. ఇప్పుడు ఏకంగా కమల్ – రజనీకాంత్ కాంబినేషన్ సినిమాని నిర్మిస్తూ చర్చల్లోకొచ్చాడు... రెడ్ జియాంట్ మూవీస్ కొత్త సీఈవోగా బాధ్యతలు తీసుకున్న వెంటనే అగ్ర హీరోలతో సినిమాలు నిర్మిస్తున్నాడు. ఈ యువకుడు రజనీకాంత్, కమల్ హాసన్ లకు ఎంతో గౌరవప్రదమైన పారితోషికాలు ఆఫర్ చేసాడంటూ కోలీవుడ్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే..



# రజనీ- కమల్ పారితోషికంలో దిగొచ్చారా?

రజనీకాంత్ –కమల్ హాసన్ భారతీయ చలనచిత్ర రంగానికి రెండు కళ్లు. దాదాపు 48 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి ఒకే స్క్రీన్‌పై కనిపించబోతుండటం ఇండస్ట్రీలోనే అతిపెద్ద సంచలనం. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు.. ఒక చారిత్రక సామాజిక-రాజకీయ కలయికగా కనిపిస్తోందనే చర్చ సాగుతోంది. దిగ్గజ హీరోల పారితోషికాలు, ఈ సినిమా వెనుక ఉన్న ఆసక్తికర విషయాల్లోకి వెళితే.. ఈ సినిమాలో వీరిద్దరికీ ఇచ్చే పారితోషికం గురించి సోషల్ మీడియాలో రెండు రకాల వార్తలు వినిపిస్తున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. వీరిద్దరూ స్నేహానికి విలువనిస్తూ సమానమైన పారితోషికం తీసుకోవడానికి మొగ్గు చూపినట్లు సమాచారం. అది ఒక్కొక్కరికి సుమారు రూ.70 కోట్ల నుంచి రూ.75 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. అయితే కొన్ని తమిళ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్, మార్కెట్ దృష్ట్యా.. పారితోషికం కంటే కూడా లాభాల్లో వాటా ఉండే అవకాశం ఉంది. సినిమా బడ్జెట్ రూ.500 కోట్లు దాటే అవకాశం ఉన్నందున రజనీ రేంజ్ పారితోషికం రూ.200 కోట్లు దాటే అవకాశం ఉందని కూడా కొందరు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా ఇద్దరు లెజెండ్స్ తెరపై సమాన ప్రాధాన్యతతో కనిపిస్తారనేది వాస్తవం. టాలీవుడ్ సెలబ్రిటీలు అంతలా ఇబ్బందిపడ్డారా? పారితోషికాల్లో తగ్గడం సాధ్యమా? అయితే రజనీకాంత్, కమల్ హాసన్ పారితోషికాలు 100 కోట్లు మించిపోయాయని చాలా కాలంగా కథనాలొస్తున్నాయి. రజనీకాంత్ అత్యధికంగా 220కోట్లు పైగా వసూలు చేసారని కథనాలొచ్చాయి. అయితే ఇప్పుడు 70 కోట్లకు ఎలా పడిపోయారు? అన్న సందేహం కూడా వ్యక్తమవుతోంది. అయితే బడ్జెట్ అదుపు కోసమే ఒక ప్లాన్ ఉంది. ఇద్దరు సూపర్ స్టార్స్ ఉన్నప్పుడు కేవలం పారితోషికాలకే వందల కోట్లు పెట్టాలి. ఇది ఒకే నిర్మాత భరించడం కష్టం. అందుకే స్టార్లకు 70కోట్ల పారితోషికం ఫిక్స్ చేసి లాభాల్లో వాటాలను కట్టబెట్టారని తెలుస్తోంది. 48 ఏళ్ల తర్వాత.. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'జైలర్' ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. వీరిద్దరూ చివరిగా 1979లో 'అల్లావుద్దీనుమ్ అల్బుత విలక్కుమ్' చిత్రంలో కలిసి నటించారు. మళ్ళీ దాదాపు 48ఏళ్లకు ఈ అద్భుతం జరగబోతోంది. సీఎం మనవడు 21 ఏళ్లకే భారీ అడుగు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మనవడు, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ కుమారుడైన 'ఇన్బన్ స్టాలిన్' ఇటీవల నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు. అతడు కేవలం 21 ఏళ్ల వయసులోనే 'రెడ్ జియాంట్ మూవీస్' సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఉదయనిధి స్టాలిన్ రాజకీయాల్లో బిజీ కావడంతో.. ఫ్యామిలీ లెగసీని ఇన్బన్ ముందుకు తీసుకెళ్తున్నారు. కమల్ – రజనీల కాంబినేషన్ సెట్ చేయడం ద్వారా తన కెరీర్‌ను గ్రాండ్ లెవల్‌లో మొదలుపెట్టారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






# విరోష్ వెడ్డింగ్

గీతా గోవిందం సినిమాతో పరిచయమైన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మొదటి సినిమాతోనే అద్భుతమైన ఆన్ స్క్రీన్ స కెమిస్ట్రీతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ జంటకు ప్రత్యేకమైన ఫ్యాన్ వేసి కూడా ఉన్న విషయం తెలిసిందే. ఇక అప్పటినుంచి ఒకవైపు రిలేషన్ లో కొనసాగుతూనే.. మరొకవైపు కెరియర్ పరంగా ఎవరికి వారు తమ సినిమాలతో బిజీగా మారిపోయారు. గత ఏడాది రహస్యంగా నిశ్చితార్థం కూడా చేసుకున్న ఈ జంట.. పెళ్లిపై అధికారిక ప్రకటన.. ఈ విషయాన్ని ఎక్కడ అధికారికంగా ప్రకటించలేదు. ఇకపోతే ఎంగేజ్మెంట్ జరిగిందని తెలిసినప్పటి నుంచి.. ఫిబ్రవరి 26న ఉదయపూర్ లోని ప్యాలెస్ లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య వివాహం చేసుకోబోతున్నారు అంటూ వార్తలు వినిపించాయి. మొన్నటి వరకు ఈ వార్తలన్నీ కూడా రూమర్స్ గానే వినిపించినా.. ఎట్టకేలకు ఫిబ్రవరి 22న ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్ అంటూ తమ పెళ్ళి విషయాన్ని బహిర్గతం చేశారు విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న. విరోష్ వెడ్డింగ్ లో జపనీస్ వంటకాలు.. ఇకపోతే






ఫిబ్రవరి 26వ తేదీన ఉదయపూర్ లోని ప్యాలెస్ లో వివాహం జరగబోతోంది. పైగా తమ వివాహ వేడుకకు సంబంధించిన పనులు కూడా రష్మిక మందన్న , విజయ్ దేవరకొండ దగ్గరుండి మరీ చూసుకుంటున్నారు ఈ నేపథ్యంలోనే విరోష్ వెడ్డింగ్ లో ఎలాంటి వంటకాలు వడ్డించబోతున్నారు అంటూ ఒక వార్త తెరపైకి రాగా.. ఈ మేరకు నటి రష్మిక మందన్న తన ఇన్స్టాగ్రామ్ స్టేటస్ ద్వారా ఈ విషయాలను అధికారికంగా ప్రకటించింది. మెనూ కార్డుతో రష్మిక మందన్న క్లారిటీ.. ముఖ్యంగా ఆమె ఇన్స్టాగ్రామ్ ద్వారా పంచుకున్న ఫోటోలను బట్టి చూస్తే తమ పెళ్లిలో జపనీస్ వంటకాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది.. రష్మిక షేర్ చేసిన ఫోటోలలో..గోల్డెన్ కలర్ క్లాత్ తో చాలా అందంగా అలంకరించబడిన టేబుల్ పై బ్లష్ పింక్ లిల్లీలు , గ్రీన్ కలర్ హైడ్రేంజాలను కలిగివున్న ఒక పూల కుండీతో పాటు గ్రీన్ కలర్ ఆపిల్స్, క్యాస్కేడింగ్ ద్రాక్ష పళ్ళ గుత్తిని ఆ టేబుల్ పై చాలా అందంగా అలంకరించారు.. దీనికి తోడు అతిథుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జపనీస్ భోజనం మెను కార్డును కూడా టేబుల్ పై చాలా ప్రత్యేకంగా అలంకరించడంతో ఈ విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అతిథుల కోసం విరోష్ జంట ప్రత్యేక శ్రద్ధ.. ఇక దీనిని బట్టి చూస్తే.. ప్రపంచవ్యాప్తంగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న కొన్ని ప్రత్యేకమైన జపనీస్ వంటకాలను ఈ వెడ్డింగ్ లో వడ్డించబోతున్నట్లు రష్మిక స్పష్టం చేసింది. మొత్తానికి అయితే తమ పెళ్లి వేడుకకు సంబంధించిన ప్రతి విషయంపై ఆచితూచి అడుగులు వేస్తున్న రష్మిక, విజయ్ దేవరకొండ ఇలా భోజనం విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో.. వారు తమ వివాహ వేడుకను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారనే కామెంట్ లు వ్యక్తమవుతున్నాయి . మార్చి 4న రిసెప్షన్.. ఇకపోతే ఫిబ్రవరి 26న వివాహం జరిగితే.. మార్చి 4వ తేదీన హైదరాబాదులోని తాజ్ హోటల్లో రిసెప్షన్ జరగనుంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయ నాయకులు, బిజినెస్ మాగ్నెట్స్ ప్రత్యేక అతిథులుగా ఈ ఈవెంట్ కి హాజరుకానున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026





## డైరెక్టర్ స్పెషల్

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న వారణాసి సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో తెలిసిందే. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఒక భారీ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన సగానికి పైగా చిత్రీకరణ పూర్తయినట్లు సమాచారం. దాదాపు రూ.1300 కోట్ల బడ్జెట్‌తో రూపొందు తున్న ఈ ప్రాజెక్ట్, భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవబోతోంది. ఈ సినిమాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించబో తున్నారు. జక్కన్న విజన్‌కు తగ్గట్టుగా మహేష్ బాబును గతంలో ఎన్నడూ చూడని సరికొత్త లుక్‌లో ఈ సినిమా కోసం సిద్ధం చేశారు. హాలీవుడ్ స్థాయి టెక్నాలజీ విజువల్ ఎఫెక్ట్స్‌తో 2027 ఏప్రిల్ 7న ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, లేటెస్ట్ గా సోషల్ మీడియాలో మహేష్‌బాబు, రాజమౌళికి సంబంధించిన ఒక షాకింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఒక కాఫీ షాప్ బ్యాక్‌డ్రాప్‌లో

# మహేష్ రాజమౌళి ఫైట్ సీన్...

వీరిద్దరూ ఒకరి కాలర్ ఒకరు పట్టుకుని సినిమాటిక్ తరహాలో కొట్టుకుంటున్నట్లు ఆ విజువల్స్ ఉన్నాయి. మహేష్ బాబు సీరియస్ లుక్‌తో రాజమౌళిపై దాడి చేయ డం, ఇద్దరి మధ్య ఫైట్ సీన్ రియలిస్టిక్‌గా ఉండటం చూసి నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. అయితే ఇది నిజమైన వీడియో కాదు, 2.0 అనే అత్యాధు నిక ఎఐ టూల్ ద్వారా క్రియేట్ చేసిన వీడియో. ఈ వీడియోను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఇది నిమిషాల్లో వైరల్ అయిపోయింది. సినిమా చనిపోయింది అంటూ ఆయన ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సృష్టిస్తున్న మ్యాజిక్‌ని గుర్తుచేశారు. సాధారణంగా ఇలాంటి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసే వర్మ, ఈసారి మహేష్ రాజమౌళిల ఫేక్ ఫైట్ సీన్‌తో అందరినీ సర్ప్రైజ్ చేశారు. ఈ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబుకు ప్రతి ఏటా సమ్మర్ వెకేషన్‌కు వెళ్లడం అలవాటని, బహుశా రాజమౌళి షూటింగ్ నుండి పర్మిషన్ ఇవ్వలేదని ఇలా ఫైట్ చేస్తున్నారేమో అని కొందరు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరికొందరైతే రాజమౌళి షూటింగ్ సెట్‌లో ఇచ్చే టార్చర్ భరించలేక మహేష్ ఇలా సీరియస్ అయ్యారని జోకులు పేలుస్తున్నారు. ఎఐ టెక్నాలజీ ఎంతలా ఎదిగిందంటే, మొదటిసారి చూసిన ఎవరైనా ఇది నిజంగా జరిగిన ఘటనే అని నమ్మేలా ఆ విజువల్స్ ఉన్నాయి. టెక్నాలజీ మారుతున్న కొద్దీ ఇలాంటి వినూత్నమైన ప్రయోగాలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. ఒకవైపు వారణాసి సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తుంటే, మరోవైపు ఇలాంటి ఫేక్ ఎఐ వీడియోలు సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచుతున్నాయి.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026




హీరోయిన్ కాజల్ అగర్వాల్ తాజాగా జరిగిన ఫిలిం ఫేర్ వేడుకల్లో బెస్ట్ యాక్ట్రెస్ క్రిటిక్స్ అవార్డు సత్యభామ సినిమాకు గాను గెలుచుకుంది. ఈ వేడుకకు ఇలా మోడ్రన్ డ్రెస్ లో అందాలు ఆరబోస్తూ హాజరైంది. కాజల్ అగర్వాల్ భారతీయ చలనచిత్ర హీరోయిన్. తేజ నిర్మించిన లక్ష్మీ కల్యాణం మూవీ ద్వారా తెలుగులో 2007లో ఆరంగేట్రం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఈమె 2009లో మెగాస్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర మూవీలో నటించింది. ఈమెకు టాలీవుడ్‌లో మంచి బ్రేక్ నిచ్చిన మూవీ ఇదే. మళ్లీ అదే ఏడాది రామ్ పోతినేనితో కలిసి గణేశ్, అల్లు అర్జున్‌తో ఆర్య-2లో నటించింది. టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చందమామ మూవీతో చిత్ర పరిశ్రమలోకి అడుపెట్టింది. ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. తర్వాత వరుసగా హిట్స్ మూవీల్లో నటించే అవకాశాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. మగధీర వంటి సూపర్ హిట్ మూవీల్లో నటించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చురగొంది. ఈ బ్యూటీ నటించిన మూవీలు దాదాపు మంచి హిట్ అందుకున్నాయి. దీంతో తెలుగులో స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది ఈ భామ. ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోల సరసన నటించి అందరినీ మెప్పించింది. తెలుగులో మాత్రమే కాదు.. వేరే ఇండస్ట్రీలో కూడా నటించింది. అక్కడ తన ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ భామ పెళ్లి చేసుకున్న తర్వాత కొన్ని రోజులు మూవీలకు దూరంగా ఉంది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి వరుసగా మూవీలు చేస్తూ బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. ఒక బిడ్డకు జన్మనించిన తర్వాత కూడా చెక్కుచెదరని అందంతో మూవీల్లో నటిస్తూ వస్తుంది. చేతినిండా మూవీలు ఉన్నా సరే సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటుంది. తన మూవీల గురించి పూర్తి వివరాలు పంచుకోవడంతోపాటుగా లేటెస్ట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తుంది.

కాజల్ అగర్వాల్

సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026



హాట్ బ్యూటీ ప్రగ్య జైస్వాల్ గ్లామర్ షో నెక్స్ట్ లెవల్. ఆమె సోషల్ మీడియాలో చేసే అందాల రచ్చ మాములుగా ఉండదు. తాజాగా ఈ అమ్మడు పింక్ కలర్ లెహంగాలో ధగధగా మెరిసిపోయింది. ఆ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందం, అభినయం కావాల్సినంత ఉన్నప్పటికీ కొందరు అమ్మాయిలు సినీరంగంలో ఎందుకో అవకాశాలను దక్కించుకోలేక కెరీర్‌లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటారు . సినీ రంగంలో స్థిరపడాలంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలని పెద్దలు ఎందుకు అన్నారో కొందరి జీవితాలను చూస్తే అర్థమవుతుంది. ఈ కోవలోకే వస్తారు అందాల ప్రగ్యా జైస్వాల్. అప్పుడెప్పుడో కంచె సినిమాతో పాపులారిటీ తెచ్చుకున్న ఈ బ్యూటీ మళ్లీ అడ్రస్ లేరు. 1991 జనవరి 12న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించారు ప్రగ్యా. పూణేలోని ప్రఖ్యాత సింబియాసిస్ లా స్కూల్‌లో న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. అనంతరం మోడలింగ్ వైపు అడుగుపెట్టిన ఈమె.. పలు బ్యూటీ కాంటెస్ట్‌లలో పాల్గొన్నారు. మోడల్‌గా దేశంలోని ప్రఖ్యాత కంపెనీల వాణిజ్య ప్రకటనల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అలా ఆర్ట్ అండ్ కల్చర్ విభాగంలో సాధించిన విజయాలు, చేసిన సేవలకు గాను ప్రతిష్టాత్మక సింబియాసిస్ సాంస్కృతిక్ పురస్కార్‌ను ప్రగ్యా జైస్వాల్ అందుకున్నారు. మోడల్‌గా తానేంటో నిరూపించుకున్న ప్రగ్యా జైస్వాల్ .. నటనపై ఆసక్తితో సినిమాల్లోనూ ఎంట్రీ ఇచ్చారు. ఈ క్రమంలో 2014లో విరుట్టు అనే తమిళ్ సినిమా ద్వారా తొలిసారిగా ముఖానికి రంగేసుకున్నారు. అనంతరం 2015లో బిగ్‌బాస్ విన్నర్ అభిజిత్ హీరోగా తెరకెక్కిన మిర్చి లాంటి కుర్రోడు సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు ప్రగ్యా .



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026


గులాబో సితాబో, స్పై, బడ్డీ చిత్రాల్లో నటించిన ప్రిషా షా లేటెస్ట్ ఫోటోలు ట్రెండింగ్ అవుతున్నాయి. ఆమె తాజా ఫోటోలు మీరు  కూడా చూడండి. ఇండియన్ సినిమా ప్రపంచంలో వర్ధమాన తారగా రాణిస్తున్న హీరోయిన్ ప్రిషా సింగ్. గులాబో సితాబో చిత్రం ద్వారా 2020 సంవత్సరంలో సినీ పరిశ్రమలో అడుగుపెట్టింది. వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే ప్రిషా సింగ్‌కు మక్కువ ఎక్కువ. ఆ ఇష్టమే టాలీవుడ్‌లో కెమెరా ముందు నటించే సమయంలో భయపడకుండా చేసిందని చెబుతోంది ప్రిషా సింగ్. అల్లు శిరీష్ కథానాయకుడిగా శామ్ ఆంటోన్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'బడ్డీ'. ఈ చిత్రంతో ప్రిషా సింగ్ హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. తాజాగా ఆమె టాలీవుడ్‌లో మరిన్ని వైవిధ్యమైన పాత్రలు చేసేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. నేను ఎయిర్ హోస్టెస్ పాత్రలో కనిపిస్తాను. అందుకోసం నేను చాలా మంది ఎయిర్ హోస్టెస్‌ను గమనించాను. వారెలా నడుస్తారు.. ఎలా మాట్లాడతారు, ఇతరులతో ఎలా ప్రవర్తిస్తారు? వంటి విషయాలను గమనించాను. వైట్ షార్ట్ డ్రెస్ ఫోజులతో ఇంటర్నెట్‌ని హీటెక్కిస్తుంది ఈ భామ.







అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఎనర్జీ డ్యాన్స్, స్క్రీన్ ప్రెజన్స్ తో కుర్రకారును ఉర్రూతలూగించింది. తక్కువ సమయంలోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుని టాలీవుడ్ ఇండస్ట్రీలోనే టాప్ హీరోయిన్ గా నిలిచింది. ఇప్పుడు ఆమె సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఆమె ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.ఆ తర్వాత తెలుగులో స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంది. ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ కొన్ని నెలలుగా శ్రీలీల నటించిన సినిమాలు హిట్టు కావడం లేదు. అయినప్పటికీ ఈ బ్యూటీ అవకాశాలు మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో తమిళంలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కమర్షియల్ హిట్ కాలేకపోయిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమిళంలో ఆమెకు అవకాశాలు మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం హీరో ధనుష్, సాయి పల్లవి కాంబోలో వస్తున్న కొత్త ప్రాజెక్టులో నటిస్తుంది. ఈ చిత్రానికి అమరన్ సినిమా డైరెక్టర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా కాకుండా ఇప్పుడు మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. అలాగే ఇప్పుడు మరోసారి శ్రీలీల పేరు మారుమోగుతుంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ నటిస్తున్న కొత్త చిత్రంలో ఈ బ్యూటీకి ఛాన్స్ వచ్చిందని టాక్. కొన్నాళ్లుగా రేసింగ్ లో బిజీగా ఉన్న అజిత్.. ఇప్పుడు తన కొత్త సినిమాను స్టార్ట్ చేయబోతున్నారట. అందులో శ్రీలీల హీరోయిన్ అని ఛాన్స్.

పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో కొత్త ఫీచర్ ఫిల్మ్‌ను ఎస్ కే గీ ఎంటర్‌టైన్మెంట్, బెంచ్‌మార్క్ స్టో రీటెల్లర్స్ సంయుక్తంగా ప్రకటించాయి. ఈ చిత్రానికి ఆర్జే షాన్ దర్శకత్వంవహించనుండగా.. శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ప్రముఖ స్టూడియోతో భాగస్వామ్యంగా ఈ సినిమా నిర్మితమవుతుంది. ఈ ప్రాజెక్ట్ ఒక ఇంటెన్స్ సైకాలజికల్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. గతంలో అనుపమషాన్ కాంబినేషన్‌లో వచ్చిన షార్ట్ ఫిల్మ్‌కు అద్భుత స్పందన రావడంతో.. ఇప్పుడు అదే జోడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇద్దరి కాంబోలో డిజిటల్ హిట్ తర్వాత బిగ్ స్క్రీన్‌పై ఈ కాంబో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ మేలో ప్రారంభం కానుంది. మూవీ టైటిల్‌ను త్వరలో ప్రకటించనున్నారు. బుధవారం (ఫిబ్రవరి 18) అనుపమ పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఈ సినిమా అనౌన్స్‌మెంట్ చేశారు. మేకర్స్ అనుపమకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఇటీవలే జటాధర మూవీని నిర్మించిన ఎస్కేజీ ఎంటర్‌టైన్‌మెంట్ తమ సంస్థ నిర్మాణంను మరింత విస్తరిస్తోంది. నిర్మాత ప్రేరణ అరోరా గతంలో రుస్తుం, టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలతో జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. ఇక అనుపమ పరమేశ్వరన్ కెరీర్ విషయానికి వస్తే.. ప్రేమమ్, కార్తికేయ 2, రాక్షసుడు వంటి హిట్ సినిమాలతో తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మంచి క్రేజ్ సంపాదించారు. ప్రస్తుతం దక్షిణ భారత సినీ పరిశ్రమలో అత్యంత డిమాండ్ ఉన్న నటీమణుల్లో ఒకరిగా అనుపమ కొనసాగుతున్నారు. ఈ కొత్త థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో అను మరోసారి తన నటనలో వైవిధ్యాన్ని చూపిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు.



అనుపమ పరమేశ్వరన్



ప్రియాంక చోప్రా

గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా తన కొత్త హాలీవుడ్ మూవీ 'ది బ్లఫ్' ప్రెస్ టూర్ లో బిజీబిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈనెల 25న విడుదలవుతుండగా ప్రచారంలో అదరగొడుతోంది. పీసీ లేటెస్ట్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తాజా ఫోటోషూట్ లో వైట్ అండ్ వైట్ కో-ఆర్డ్ సెట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దుస్తుల డిజైన్ ని విశ్లేషిస్తే, ప్రెస్ టూర్ మొదటి రోజు కోసం ప్రియాంక ఒక క్లాసీ వైట్ బ్లేజర్.. దానికి మ్యాచింగ్ అయ్యే వైట్ వైడ్-లెగ్ ట్రౌజర్స్ని ఎంపిక చేసుకుంది. ఇది చాలా పవర్ఫుల్ ఎలివేషన్ తో ప్రొఫెషనల్ లుక్ని ఇస్తూనే పీసీఆమెలోని ఫ్యాషన్ ఐకాన్ను ఎలివేట్ చేసింది. ఈ వైట్ లుక్కు కాంట్రాస్ట్గా నిమల్ గోల్డ్ జ్యువెలరీ, స్టైలిష్ సన్ గ్లాసెస్ ధరించింది. ముఖ్యంగా పీసీ థై స్లిట్ ఎలివేషన్ ఉన్న గౌన్, ఇన్నర్ అందాలను ఆవిష్కరించే స్టైల్ యూత్ కి కనెక్టయింది. ప్రియాంక ఈ ఫోటోలను షేర్ చేస్తూ తన సినిమా థీమ్ అయిన పైరేట్ కోర్ను కూడా ప్రస్తావించింది. సినిమా కాన్సెప్ట్ ప్రకారం.. ఇందులో ఒక సముద్రపు దొంగ పాత్రలో పీసీ నటిస్తోంది. కాబట్టి ప్రెస్ టూర్ లో కూడా ఆ పైరేట్ వైబ్ని (లెదర్, బూట్స్, లేదా అడ్వెంచరస్ ఎలిమెంట్స్) తన మోడ్రన్ డ్రెస్సింగ్లో మిక్స్ చేస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ప్రస్తుతం లండన్, అమెరికాలోని వివిధ నగరాల్లో పర్యటిస్తోంది. 43 ఏళ్ల వయసులో కూడా ప్రియాంక తన ఫ్యాషన్ సెన్స్తో నేటి తరం కు గట్టి పోటీ ఇస్తోంది. ప్రయోగాత్మకమైన దుస్తులను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందే ఉంటుంది. ది బ్లఫ్ ఫిబ్రవరి 25 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 19వ శతాబ్దపు కరేబియన్ దీవుల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో ప్రియాంక తన కుటుంబాన్ని కాపాడుకునే బ్లడీ మేరీ అనే పాత్రలో నటిస్తోంది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఫిబ్రవరి 27 2026





రఫ్ నోట్ ప్రొడక్షన్ సంస్థ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక తమిళతెలుగు ద్విభాషా చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్' ప్రధాన చిత్రీకరణ పూర్తైంది. ప్రముఖ దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం విభిన్న ప్రదేశాల్లో విస్తృతంగా షూటింగ్ జరుపుకుంది. ప్రస్తుతం చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, విజయ్ మిల్టన్ శైలికి అనుగుణంగా వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఈ చిత్రంలో విశిష్టమైన నటీనటుల సమాహారం ఉంది. ఆరి అరుజునన్ తొలిసారి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. రాజ్ తరుణ్ ఈ చిత్రంతో తమిళంలో అడుగుపెడుతున్నారు. భరత్ కీలక భావోద్వేగ పాత్రలో నటిస్తున్నారు. అమూ అభిరామి, కిశోర్ ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో కనిపించనున్నారు. ప్రత్యేక ఆకర్షణగా స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. తన ప్రత్యేక గాత్రం, సామాజిక అంశాలపై ఆధారిత గీతాలతో యువతలో గుర్తింపు పొందిన వేధన్ పాల్గొనడం ద్వారా చిత్రానికి సాంస్కృతిక, సంగీత పరమైన ప్రత్యేకత కలగనుంది. షూటింగ్ పూర్తైన సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సినిమా కోసం అందరూ శారీరకంగా, భావోద్వేగంగా కష్టపడ్డారని తెలిపారు.

# ఈ సమ్మర్ అంతా నభా సందడే.. సందడి

బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ కు ఈ సమ్మర్ ఎంతో స్పెషల్ గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధం ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్ లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. నాగబంధం చిత్రంలో పార్వతి క్యారెక్టర్ లో, స్వయంభు చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పుకోవచ్చు. స్వయంభు, నాగబంధం చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్ కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్ గా మరో స్థాయికి వెళ్లడం ఖాయం. ఈ రెండు చిత్రాల విజయాల పట్ల, తన క్యారెక్టర్స్ కు రాబోయే రెస్పాన్స్ పట్ల నభా నటేష్ కాన్ఫిడెంట్ గా ఉంది. ఇప్పటికే స్వయంభు, నాగబంధం చిత్రాల టీజర్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఇలా ఒక యంగ్ హీరోయిన్ నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు సమ్మర్ రిలీజ్ కు వస్తుండటం విశేషంగా చెప్పుకోవచ్చు.


టాలీవుడ్ లో కొత్త కొత్త భామలు చాలా మంది రాణిస్తున్నారు. మన హీరోయిన్స్ మాత్రమే కాకుండా ఇతర బాషల నుంచి వచ్చిన హీరోయిన్స్ కూడా మన దగ్గర సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. కానీ వారి పోటీని కొంతమంది తట్టుకోలేకపోతున్నారు. స్టార్ హీరోయిన్స్ బడా సినిమాలు చేస్తుంటే కుర్ర హీరోయిన్స్ చిన్న సినిమాలతో హిట్స్ అందుకుంటున్నారు. కానీ మరికొందరు భామలు మాత్రం అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. వారిలో నాభ నటేష్ ఒకరు. ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ ఉంది.






నభా నటేష్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఫిబ్రవరి 27 2026

నాని ప్యారడైజ్ మూవీ స్టిల్



అడవిశేష్ డెకాయిట్ మూవీ స్టిల్






టాక్సిక్ మూవీ స్టిల్



అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ? బాహుబలి నిర్మాత శోభు మిహిరా విజువల్ ల్యాబ్స్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



ప్రియాంక చోప్రా